# కొత్త మేడ





ఇది కొత్త మేడ.

నిజానికి అది పాత మేడే. కాని, జనం 'కొత్త మేడ' నే పిలుస్తారు ఇప్పటికీ.

ఆ మేడ తరవాత అంత అందమైన మేడ ఆ ప్రాంతంలో లేకపోవడం, చాలాకాలం క్రితం కట్టినా నిన్ననే కట్టడం పూర్తిచేసినట్టు కనిపించడం ందుకు కారణాలు కావచ్చు.

ఏమైతేనేం, ఆ పాత మేడకు కొత్త మేడ అనే పేరు.

సరిగ్గా కొత్త మేడకు ఎదురుగా ఒక ఇల్లు ఉంది. న్ని ఇల్లు అనడం కన్న పాక అని అనడమే సబబు. దురెదురుగా ఉన్న కొత్త మేడను, పాకను రుచేస్తూ నిద్రమత్తుతో పడి ఉన్న తారు రోడ్డు ంది.

రోడ్డు మీదనుంచి పోయేవారికి కొత్త మేడ, దాని ందాన్ని స్థిరంగా మోస్తూన్న పాలరాతి స్తంభాలు నిపిస్తాయే కాని, పాక మాత్రం వెతికినా కనిపించదు.

పాకకు, రోడ్డుకు నడుమ ం'డ్డు వారగా లేచిన ట్లు పాకను దాచేస్తూంటాయి. అందుచేత అక్కడ క ఒకటి ఉన్నదనే సంగతి చాలామందికి తెలీనే లియదు.

కొత్త మేడమీద నిలబడి చూస్తే మాత్రం పాక ాలా తమాషాగా, బొమ్మరిల్లులా, పికాసో చిత్రంలా, యోమయమైన అందంలా కనిపిస్తుంది.

కొత్త మేడకు చాలా గదు లున్నాయి. కాని, పెద్దగది ాత్రం ఒక్కటే ఒక్కటి. ఆ గది అద్దాల కిటికీలో ంచి, సిగరెట్టు పొగలోనుంచి, దళసరి అద్దాల్లో

**ఇంగ్లీషు టెరిలిన్**



పేంట్, షర్టు ముక్కలు ( 1.25 & 2.15 మీటరు ) రెండు ముక్కలకు క్లియరెన్సు అమ్మకపు ధర రు. 25/-లు. రెండుసెట్లు ( 2.50 & 4.30 మీటరు ) రు. 48-లు. సూటు నిడివి ఇంగ్లీష్ టెరిలిన్ ( 3 మీటర్లు ) రు. 40/- వి.పి.పి. చార్జీలు రు. 2-50.

**ARVIND AGENCIES (WAP-25),**
**Box 1408, Delhi-6.**

**ఇంకా పొడుగు ఎదగండి**



నూతన శాస్త్ర పద్ధతులతో, వ్యాయామములతో ఎక్కువ పొడుగు కండి, ఆరోగ్యవంతులు కండి. స్త్రీ, పురుషులకు ఎల్లరకు అనువైనది. దీని వంటి కోర్సు, లేక పుస్తకం మరొకటి లేదు. వివరములు ఉచితం.

**TOTAL HEALTH**
**Azad Market (A.P.V.)**
**Delhi-6**

# రు 10,000/- గెలుచుకోండి

## 144 రొక్కపు బహుమతులు !

# కాల్గేట్ బేబీ పౌడర్ ఫోటోగ్రాఫుల పోటీ !

మీకు 1½ ఏళ్ల లోపుగా లేక 1½ ఏళ్లనుండి 3 ఏళ్ల మధ్య వయస్సులో ఒక పాపాయి ఉందా? పాపాయిల ఫోటోలను యీ రెండు తరగతులలో దేనికైనా పంపండి. ప్రతి తరగతిలోను 72 రొక్కపు బహుమతులు యివ్వబడతాయి :

**రు. 1,000 మొదటి బహుమతి**

**రు. 500 రెండవ బహుమతి**

ఇంకా, 70 కన్సొలేషన్ బహుమతులు ఒక్కొక్కటి రు. 50 !

**ఎలా పాల్గొనాలి :**

అది ఎంతో సులభము ! మీరు యిలా చేయండి—

ఒక ఫోటోగ్రాఫు మీ పాపాయిది పై తరగతిలో ఉండేది పంపాలి

ఒక అమ్మివేయబడిన రొక్కపు రసీదు — కాల్గేట్ బేబీ పౌడరు యొక్క లార్జ్ లేక జయంట్ సైజు డబ్బా కొన్నట్లు చూపే రసీదు

ఒక ఎంట్రీ కూపను-మీరు పౌడరు డబ్బా కొనే షాపులో లభిస్తోంది.

గెలుపొందుటకు ఎన్ని మంచి అవకాశములు ! నేడే పాల్గొనండి !




**ముగింపు తేదీ : 30వ జూన్, 1966.**

CBP.0 G.TEL.


# కొత్త మేడ

నుంచి, వర్చివి వచ్చని చెట్ల చిగుళ్ళపైనుంచి జమీందారు ఆప్యాయంగా పాకవైపు చూస్తూ ఉంటారు.

ఊసుపోక కాదు; పనేమీ లేకనా కాదు.

గుట్టల కొలదీ ఫైళ్ళు ఆయన సంతకం కోసం ఎదురుచూస్తూంటాయి. పందల కొద్దీ జనం ఆయనతో కరచాలనం కొరకు చేతులు నులుముకొంటూ కూర్చుంటారు. ఎన్నో విలాసాలు, మరెన్నో వినోదాలు కళ్లల్లో వత్తులు వేసుకుని కాచుకు కూర్చుంటాయి.

వీటన్నిటినీ మరిచిపోయి ఆయన అలా అద్దాల కిటికీ దగ్గిర నిలబడి పాక వైపు చూస్తూనే కూర్చుం టారు.

అలా చూడటంతో ఆయనకు సంతోషమే లభి స్తుందో, లేక సంతాపమే కలుగుతుందో చెప్పడం కష్టం. ఆ సంగతి ఆయనకే సరిగ్గా తెలియదు.

● ● ● ●

మెత్తటి సోఫాలు, అందమైన బీరువాలు, నగ్న స్త్రీ పాలరాతి శిల్పం, గోడలకు బిగించిన పులి బుర్రలు — అన్నీ చీకట్లో ముంచేసుకుని, సిగరెట్టు ముట్టించి తాపీగా పొగలాగుతూ పాక వైపు చూడటం ఆయనకు బాగుంటుంది.

సరిగ్గా ఆ సమయానికే పాకలోనుంచి వెలుతురు గడప మీదికి జారి బంతిమొక్కల వరకూ పాకుతూ ఉంటుంది. ఆ వెలుగు విద్యుద్దీపానిది కాదు; హరికేన్ లైటుదీ కాదు. ప్రమిద కాంతే కావచ్చు. ఏదైతేనేం ఆ కాంతిలో అందము, పవిత్రత విడదీయరానంతగా కలిసి ఉన్నాయి.

అత్యంతాధునికమైన విద్యుద్దీప కాంతికి కూడా ఆ సొగసు లేదు. లేదనే జమీందారు నమ్మకం.

అందుకే ఆయన తన గదిలోని దీపాలు ఆర్పేసుకుని, చీకట్లో మునిగిపోయి పాకలోనుంచి లేచే వెలుగుని తన్మయత్వంతో చూస్తూ కూర్చుంటాడు.

చీకట్లో కూర్చున్న జమీందారుకు, ఆ వెలుగుతో పాటు పాక చుట్టూ అల్లుకున్న తీగలు, వాటి నడుమ చిన్న చాప—వాళ్లిద్దరూ—అస్పష్టంగా కనిపిస్తూ ఉంటారు.

అవును. వాళ్ళు ఇద్దరే, ఇద్దరే ఇద్దరు.

ఆమె రూపం పోసుకున్న దీపకళ.

అతను జీవం ధరించిన ఉత్సాహం.

తనతో కలుపుకుని ప్రపంచమంతా ఆమె కళ్లలో కనిపిస్తుంది అతనికి. ఆమెకు అతని వెడద రొమ్మే ప్రపంచమై తోస్తుంది. వాళ్లిద్దరూ ఇద్దరు కారు. ఒక్కరే. ఒక్కటే ఆత్మ. భౌతికమైన ఉపాధుం మాత్రం వేరు.

వాళ్ల చుట్టూ ఉన్నది స్వర్గం, స్వప్నం, సత్యం. వాళ్లిద్దరూ కష్టసుఖాలు సమంగా పంచుకుంటు ఒకరికోసం ఒకరు, ఒకర్ని చూసుకుంటూ మరొకర జీవిస్తున్నారన్నది నిజం. కాని, వాళ్ల చుట్టూ ఉన్నది మాత్రం స్వర్గం కాదు. ఎండకు ఎండి, వానకు తడి సోతూన్న మామూలు నేల.

**ఇతరుల దుఃఖాన్ని పంచుకొనేవారు పలువురు ఉంటారు ప్రపంచంలో. కనకనే మానవులు మనగలుగుతున్నారు. సుఖం వేరు. ఇతరుల ఆనందంలో పాలు పంచుకొనడం మాట అటుంచితే చూచి ఓర్వగలవారు కూడా అరుదుగా ఉంటారు, ఎందుచేతనో!**

---

అవుగాక! ఆ సాదానేల వాళ్ల మమతలతో అమర లోక మయింది. స్వర్గమంటూ ఉంటే అది ఇదే అయి ఉండాలి. ఇది జమీందారు భావన.

జమీందారుకు అక్కడ కమ్మని స్వర్గమే కనిపిస్తుంది. మానేజరుకు మాత్రం అక్కడ నమ్మకంగా ముళ్ల పొదలే కనిపిస్తాయి.

చూపుల్లో ఎంత వ్యత్యాసం! నిజంగా చూసేది సంస్కారమే, మామూలు చూపులు కావు కాబోలు. అంతే అయి ఉండాలి. లేకుంటే జమీందారుకు కనిపించే స్వర్గం మానేజరుకు ఎందుకు కనిపించలేదు?

ఎన్నో సుదీర్ఘమైన రాత్రులు — 'ప్రతి రాత్రి ఇక్కడ మరి నిల్చోకూడదు' అని అనుకుంటూనే నిల్చుని గడిపేశారాయన, ఆ అద్దాల కిటికీ దగ్గిరే, పొగ పీలుస్తూ నిట్టూరుస్తూ.

ఇంతకూ తన్ను అంతగా ఆకర్షిస్తూ ఉన్న ఆ ఇద్దరిని గురించీ బొత్తిగా ఆయన కేమీ తెలిదనే చెప్పాలి. అందు కాయన చెప్పుకోదగ్గ ప్రయత్నమూ చెయ్యలేదు. చెయ్యాలని లేక కాదు. ఏదో అడ్డు అడ్డంగా వచ్చి పడేది. అది తరతరాలుగా తన వంశాన్ని పెనవైచుకుని వస్తున్న ఆధిక్యతే అయి ఉండాలి.

ఆయన ఒకప్పుడు పెద్ద జమీందారు. ప్రస్తుతం మాజీ జమీందారు. ఆనాటి జమీతోబాటు ఏనుగులు, గుర్రాలు — అన్నీ అంతరించాయి. అయినా వెన్నెల విందులు, మత్తు ద్రవ్యాలు — అన్నీ అలానే నిలబడిపోయాయి, బిడ్డ పోయినా పురిటివాసన పోలేదన్నట్లు.

చాప చిరిగినా చదరంతైనా మిగలకపోదు. జమీ పోయినా కొంప మునిగిం దేమీలేదు. విహరించడానికి కార్లు, తోటలు, నివసించడానికి మేడలు, చిత్తుగా డబ్బు తెచ్చే పది సినిమా హాళ్ళు, రెండు పంచదార మిల్లులు ఉన్నాయి.

ఆయన తాతగారికి పెద్ద ప్రభువన్న పేరుంది. తన హయాంలోనే కంచువిగ్రహాన్ని చేయించుకుని నాలుగు వీథులూ కూడబలుక్కునేచోట నిలబెట్టించాడు తండ్రి. ఇక జమీలు తమ చేతుల్లో నుంచి జారిపోయే సమయంలోనే ఒక పేటకు తన పేరు పెట్టించుకున్నాడు.

ఎటొచ్చీ ప్రస్తుతం మునిసిపల్ పెద్దలు ఆ పేటకు తన తండ్రి పేరు పీకేసి మరొకడి పేరుతో నామఫలకం బిగించడం, అంతటితో ఆగకుండా తన తాత నిలువెత్తు విగ్రహాన్ని ఉన్నచోటునుంచి కదిలించడానికి చేసే ప్రయత్నాలు తలుచుకొన్నప్పుడల్లా అతని హృదయం తడిబట్ట పిండిన ట్లవుతుంది.

అటువంటప్పుడు బతుకుమీద అసహ్యం వేస్తుంది. చస్తే బాగుండిపోవు ననిపిస్తుంది. ఎన్నో ప్రశ్నలు పుట్టలోని చీమల్లా బిలబిల లాడతాయి.

ఏమి టీ కాలం? ఎందు కిలా మారుతూంది?

కాలం మారుతూంది. దానితోపాటే మానవుని ఆలోచనలూ మారిపోతున్నాయి. సృష్టిలో నిలకడగా ఉన్నది ఏదీ లేదు. ప్రతిదీ అనుక్షణం మారుతూనే ఉంది. మన ఇష్టానిష్టాలతో నిమిత్తం లేకుండా కాలానికి లొంగిపోక తప్పదు. ఎంత భయంకరమైన దీ కాలం? దీని స్వరూప స్వభావా లేమిటి? ఆద్యంతా లెక్కడ?

వాటికి సమాధానం తెలుసుకునే దాకా అతని ప్రయత్నం సాగదు. గాజుగ్లాసు చేతి కందుతుంది. కళ్ళు మత్తుగా నిద్రలో కూరుకుపోతాయి.

అతను చాలా సుఖపడ్డాడు; పడుతున్నాడు కూడా. పడిన కష్టాలు చాలా తక్కువ. అసలవి కష్టాలు కానేమో!

ఒక రోజున కారు చెడితే పది అడుగులు ఎండలో నడిచాడు. తోటలో విహరిస్తుంటే చప్పున వచ్చిన వానకు సిల్కు లాల్చీ తడిపొడిగా తడిసింది. మరో రోజున భోజనం అయిదు నిమిషాలు ఆలస్యమై ఆకలితో అల్లాడిపోయాడు. అంతే.

అతనికి సుఖాలమీద కన్నా కష్టాలమీదే మోజు ఎక్కువ. అయినా కష్టాలను కోరితెచ్చుకునే స్వభావం కాదు. అతను సుఖపడుతున్నా సుఖపడటం లేదు. కష్టపడా లనుకున్నా కష్టపడలేదు. సుఖమో, దుఃఖమో తెలుసుకొనే అవకాశం లేకుండా జీవితం సాగిపోతున్నది.

ఒకసారి తన కారుకింద పడబోయిన పసిదాన్ని పదిలంగా అప్పగించినందుకుగాను గుడ్డి ముసలిది దగ్గిరగా తన్ను తీసుకుని ఒళ్లంతా ఆప్యాయంగా తడివి దీవించింది.

మరోసారి కదల్లేని తన స్థూలకాయాన్ని చూసి పల్లెటూరి పిల్ల జాలిగా నవ్వింది. ముసలిదాని ఆప్యాయతను, పల్లెపిల్ల జాలిచూపులను ఆయన పదిలంగా దాచుకున్నారు. అవిలేకపోతే అతని జీవితం ఉత్త శూన్యం, ఎడారి.

• • •

ఒక సంవత్సరం కిందటి సంఘటన. జమీందారుకు 'చస్తే బాగుండును' అని కాక నిజంగా చావాలనిపించిన రోజు అది. జమీందారు కిటికీలోనుంచి చూస్తున్నారు. ఎదటి పాక మరీ అందంగా కనిపిస్తూంది. నాయకీ నాయకులిద్దరూ ఏవో పదార్థాలతో నిండిన అరిటాకు మధ్యన వేసుకుని, దానికి చెరో పక్కనా కూర్చున్నారు.

నవ్వులు, కేరింతాలు, పరిహాసాలు. వాటి నడుమ భోజనం. ఎవరి మట్టుకు వారు తినడం లేదు. ఒకరిని మరొకరు బుజ్జగిస్తూ తినిపిస్తున్నారు.

లోకంలోని ఆప్యాయత, మమత, పవిత్రత అక్కడే నిలిచిపోయాయి.

బంగారు పళ్లాలు, బాధ్యత తప్ప ఆప్యాయత తెలియని బట్లరు వడ్డన, తన అర్థరహిత జీవితం ఒక్కసారి జమీందారు చుట్టూ తిరిగాయి.

ఒంట్ర వేడెక్కింది. తాతలనాటి కత్తులు గుండెల్లో దిగిన ట్లనిపించాయి. విశాలమైన కొత్త మేడ ఇరుగ్గా తోచింది.

---

## ఆకుండి రాజేశ్వరరావు

---


# అమర్ కోస్

(రిజిస్టర్డు)

స్వచ్ఛమైన గ్లూకోస పొడి. శీతల పానీయాలలో కలిపి త్రాగండి.

పంచదారకు బదులుగా అమర్ కోస్ వాడి చూడండి. ఎంత వ్యత్యాసంవుంటుందో మీకే తెలుస్తుంది. అదనపు పుష్టి నిస్తుంది. యువకులకు, ముదుసళ్లకు కూడా మంచిది. జబ్బుపడి లేచిన తర్వాత, ఆరోగ్యంగా వున్నపుడుకూడా వాడితే మంచిది. చాలా ఆదాయకర మైనదికూడా.

అమర్ చంద్ శోభాచంద్

మద్రాసు-3.



EP-AS-11

# పాదముల దురద చర్మము దురద

మీ చర్మము యొక్క దురద. మంట మీకు పూర్తిగా అశాంతి కలిగించుచున్నదా? మీ చర్మము పగిలి, రక్తము కారుచున్నదా? పాదముల వేళ్లసందున పగుళ్లు ఏర్పడినవా? ఇట్టి పగుళ్లు ఇంకనూ హెచ్చుచున్నవా? ఇట్టి చర్మ వ్యాధులను కలిగించు క్రిమి పేర్వేరు నామములతో వ్యవహరింప బడుచున్నది. మీ చర్మ వ్యాధులు పూర్తిగా తొలగుటకు అందుకు కారణభూతమగు క్రిమి సంతతిని నశింప చేయవలయును. శాస్త్రోక్తముగా తయారైన నిక్సొడెర్మ్ (NIXODERM)తో మొదటి పూతకే దురదతగ్గి, క్రిములు నశించి చర్మము యథా ప్రకారముగా మృదువై ఉత్రమగును, నిక్సొడెర్మ్ (NIXODERM) జయప్రదముగా దురదను పోగొట్టి, కాళ్ళ పగుళ్ళు నయము చేయుటకు తోడ్పడి తదితర గజ్జి, మొటిమలు, చీడ, కురుపులు, తామర మొదలగు కాఠినతర చర్మ వ్యాధులనుగూడ నయము చేయును. మీకు పూర్తిగా గుణమునిచ్చి, సంతృప్తి కరచగల నిక్సొడెర్మ్ (NIXODERM)ను నేడే మీ కెమిష్టు వద్ద కొనండి.

అటువంటి దృశ్యం చూడ్డం అతనికి అదే మొదటి సారి. భార్యాభర్తల నడుమ మమత అంత బలంగా ఉంటుందనిఅతనుఎన్నడూ భావించలేదు. ఆసమయంలో అతనిలో తను కూడా తన భార్యతో కలిసి నవ్వాలని, భోజనం చెయ్యాలని—పరిగెత్తాలని ఇలా ఎన్నో ఊహలు ఒక్క క్షణంలో చెలరేగాయి.

వెంటనే ఆమెకోసం ప్రయత్నించాడు. బెంగుళూరుకు, బొంబాయికి నడుమ విమానంలో ఆ క్షణాన ఆమె ఉన్నట్లు తెలిసింది.

తరవాత మరో నెలకు ఫోనులో మాట్లాడే అవకాశము, మరి రెండు నెలల పిమ్మట కలుసుకునే అదృష్టము కలిగాయి.

తీరా ఆమెను కలుసుకున్నాక, ఇంతకాలమూ తన్ను వెంటాడుతూ వచ్చిన కోర్కెలను వెలిబుచ్చడానికి చచ్చేటంత సందేహం వచ్చి పడింది. ''జమీందారుల రక్తం తమలో లేదా ఏం?'' అని ఆమె ఎక్కడ అనిపోతుందో! తియ్యని తనకోర్కెలు జమీందారు విషంలా దిగమింగుకున్నాడు.

● ● ● ●

ఆ రోజున చలి జాస్తిగానే ఉంది. తోడుగా చిన్న తుంపర. పీటని ఆవరించుకుని జబర్దస్తీగా చిక్కబడుతూన్న చీకటి. ప్రతిరోజులానే ఆ రోజున కూడా జమీందారు తన గదిలో చీకటిలో కిటికీ ముందు కూర్చుని ఆ ఆనందధామం వైపు చూస్తున్నారు.

చీకట్లో అతని హృదయం సంతోషంతో ఉరకలు వేస్తూంది. నందనవనంలోనుంచి కోయిల పాట లాంటి పాట రమ్యమైన శ్రుతి తోడుగా వినిపిస్తూంది.

అమృతంలోనుంచి తడిసి వస్తూన్నట్టుంది. సంగీతానికే అతీతమైన సంగీతం అది.

ఆ పాటకు రాళ్ళు కరగడం, పాములు పడగలు విప్పడం, నెమళ్ళు పురులు విప్పడం జరగకపోవచ్చు. కాని, జమీందారు గుండె బిగబట్టడం మాత్రం జరిగింది.

ఆమె పాడుతూంది. అత డొక వాద్యం వాయిస్తున్నాడు. అది వీణ కాదు. సితార్ కూడా కాదు. కొబ్బరి చిప్పకు రెండు తీగలు బిగించిన సాదా వాయిద్యం అది.

ఒళ్లంతా చెవులు చేసుకుని జమీందారు వింటూనే ఉన్నారు. సన్నని పాట పాకనూ, తోటనూ, కొత్త మేడనూ దాటి ప్రపంచాన్ని ఆవరించుకుంటూంది.

ప్రపంచం అంతా ఆ పాటకు నిదరపోతున్నట్లు ఉంది. ఆ సమయంలో జమీందారుకు వింతగా ఒళ్ళు పులకరించింది. మనస్సు చెమ్మగిలింది. చేతులు ఒణికాయి. సిగరెట్టు జారింది. తనమీద తనకే అసహ్యం వేసింది. తల గోడకేసి బాదుకోవాలని, బట్టలు విడిచేసి గెంతాలని బుద్ధిపుట్టింది. అంతలోనే—అరే!

సంగీతం ఆగిపోయింది. నందనవనం మూగపోయింది. నిఖిల ప్రపంచమూ నిశ్శబ్దంలో బాధగా మూలిగినట్లయింది. జమీందారు ముఖానికి చెమట పట్టింది. తలలోనుంచి ఆవిర్లు లేచాయి. ఇంకా అలానే ఆ భయంకరమైన నిశ్శబ్దంలో పిచ్చిగా చీకటివైపు చూస్తూనే ఉండిపోయాడు.

గదిలో గుప్పున లైట్లు వెలిగాయి.

జమీందారు తుళ్లిపడటం, మానేజరు పొడిగా దగ్గడం ఒక్కసారే జరిగాయి. తెచ్చిపెట్టుకున్న వినయాన్ని మానేజరు కనబరిచాడు. పుట్టుకతో వచ్చిన హుందాతనంతో జమీందారు ముఖంలోని దైన్యాన్ని కప్పివేసుకున్నాడు. ఆయన చూపులు దళసరి కిటికీ అద్దాల్లోనుంచి ఎదటి పాకవైపు పాకురుతూనే ఉన్నాయి.

''ఆ అలాగావాళ్లు ఉంటూన్న పాక, రొడ్డ్డి వెంకటాద్రి గారిది. పాపం! ఆయన వ్యాపారంలో చిత్తుగా దెబ్బ తిన్నాడు లెండి! ప్రస్తుతానికది అమ్మజూపుతున్నాడు. మన చలమయ్యగారు అయినకాటికి తీసుకుని అక్కడ భవనం లేపే ప్రయత్నంలో ఉన్నారు'' అన్నాడు మానేజరు.

ఆ మాటతో జమీందారుకు మనస్సు మడతబడినట్లయింది. ఎవరో బలంగా తన పీక నొక్కి గుండెలమీద బాదినట్లనిపించింది.

క్షణకాలం తన్ను తానే మరిచిపోయి దిగాలు పడ్డారు. తరవాత కాస్త తేరుకుని, ''చలమయ్యగారికెందు కంత శ్రమ. కావాలంటే మన భవనమే ఇచ్చేదాం' అన్నారు.

జమీందారు నిజంగా సిద్ధసంకల్పుడే

కొత్త మేడ తెలుపునుంచి నీలిరంగుకు మారింది, ద్వారాలు, కిటికీలు కొత్త తెరలను దించుకున్నాయి కొత్తకార్లు వరుసగా పోర్టికోలో ఆగాయి. కొత్త మేడ నిజంగా కొత్త సందడితో నిండిపోయింది

కాని, ఈ వార్తంతా పాకలోని ఆ అమాయికులకు తెలియదు. అంతే కాదు; తాము నవ్వులు పండించుకుంటూన్న ఆ చిన్న కొంప, దాన్ని ఆవరించుకుని పెరుగుతూన్న పిచ్చి మొక్కలు... అన్నీ... అంతవరకూ ఆ కొత్తమేడలో ఉంటూవస్తూన్న జమీందారుగారికి దఖలుపడ్డ విషయం, అప్పటికే కాదు—ఇప్పటికి కూడా తెలియనే తెలియదు. ★



బంధంలో అనుబంధం  చిత్రం—గోలి నాగేశ్వరరావు (హైదరాబాదు)